# 24th Meeting of the Working Mechanism for Consultation & Coordination on India-China Border Affairs

May 31, 2022

# భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు & సమన్వయం కోసం కార్యాచరణ యంత్రాంగం యొక్క 24వ సమావేశం

మే 31, 2022

1. భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు & సమన్వయం కోసం కార్యాచరణ యంత్రాంగం (డబ్ల్యూఎంసీసీ) యొక్క 24వ సమావేశం 2022 మే 31న జరిగింది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని అదనపు సెక్రటరీ (తూర్పు ఆసియా) నేతృత్వం వహించారు. చైనా ప్రతినిధి బృందానికి చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సరిహద్దు & సముద్రపు విభాగం డైరెక్టర్ జనరల్ సారథ్యం వహించారు.

2. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి పశ్చిమ సెక్టార్లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి పరిస్థితిని ఇరు పక్షాలు సమీక్షించాయి. 2021 నవంబర్లో డబ్ల్యూఎంసీసీ చివరి సమావేశం జరిగిన నాటి నుండి, ఇరు పక్షాలు 2022 జనవరి మరియు మార్చి నెలల్లో 14వ మరియు 15వ సీనియర్ కమాండర్ల సమావేశాలను నిర్వహించిన విషయాన్ని వారు గుర్తు చేసుకున్నారు. చైనా విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ వాంగ్ యీ కూడా 2022 మార్చిలో భారత్‌ను సందర్శించి, విదేశీ వ్యవహారాల మంత్రి ఇంకా జాతీయ భద్రతా సలహాదారుతో చర్చలు జరిపారు.

3. తూర్పు లద్దాఖ్లోని పశ్చిమ సెక్టార్లో ఎల్ఏసీ వెంబడి ప్రస్తుత పరిస్థితులపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. ఇరు దేశాల విదేశాంగ మంత్రులు సూచించినట్లుగా, సాధ్యమైనంత త్వరగా ఎల్ఏసీ

వెంబడి మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి దౌత్య మరియు మిలిటరీ మార్గాల ద్వారా చర్చలను కొనసాగించాల్సిందేనని ఇరు పక్షాలు అంగీకరించాయి. దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాలను సాధారణ స్థాయికి తిరిగి తీసుకొచ్చేందుకు తగిన పరిస్థితులను నెలకొల్పేందుకు వీలవుతుంది. ఈ నేపథ్యంలో, ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందాలు మరియు ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా పశ్చిమ సెక్టార్‌లోని ఎల్ఏసీ వెంబడి అన్ని ఘర్షణ పాయింట్ల నుండి బలగాలను పూర్తిగా ఉపసంహరించుకోవాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు, వీలైనంత త్వరలోనే తదుపరి (16వ) విడత సీనియర్ కమాండర్ల సమావేశాన్ని నిర్వహించేందుకు వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**మే 31, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.